ఫార్మా వ్యతిరేక పోరు ఉధృతం

మొదటిపేజీ తరువాయి...

మేడిపల్లిలో ఫార్మా వ్యతిరేక ర్యాలీ నిర్వహించగా, సోమవారం తాటిపర్తి గ్రామంలో రైతులు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఫార్మా ఏర్పాటు వలన జరిగే అనర్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.

అవగాహన సదస్సులకు అనుమతులు అవసరమా..

ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో బాధిత గ్రామాలైన మేడిపల్లి, తాటిపర్తి, నానక్‌నగర్, కుర్మిద్ద గ్రామాల్లో జరుగుతున్న అవగాహన సదస్సులకు పోలీసుల అనుమతులు తప్పనిసరి అని చెబుతున్నారు. తాటిపర్తిలో జరిగిన అవగాహన సదస్సు వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. పోలీసులు అడ్డంకులు సృష్టించాలని చూస్తున్నారని, ఫార్మాసిటీ రద్దు అయ్యే వరకు పోరాటాలు నిర్వహిస్తామని సరస్వతి తెలిపారు.

భువనగిరి ఆర్డీవో కార్యాలయం గేటు ఎదుట ధర్నా చేస్తున్న ట్రిపుల్‌ఆర్ బాధిత రైతులు

అలైన్‌మెంట్ మార్చే వరకూ ఆందోళనలు

భువనగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట బాధిత రైతుల ధర్నా

భువనగిరి అర్బన్, డిసెంబర్ 30 : ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చే వరకూ ఆందోళనలు చేస్తామని, భూములు మాత్రం ఇచ్చేది లేదని బాధిత రైతులు స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని రాయగిరి, పెంచికల్‌పహాడ్ గ్రామాల రైతులు సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవార్డు విచారణ సమావేశాన్ని బహిష్కరించారు. బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం చేస్తున్నదని విమర్శించారు. ట్రిపుల్‌ఆర్ నిర్మాణంలో చిన్న, సన్నకారు రైతులు మాత్రమే భూములు కోల్పోతున్నారని, అలైన్‌మెంట్ మార్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి. చిత్రంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, కిశోర్‌గౌడ్

ఆర్‌ఆర్‌ఆర్ ఘనత కేసీఆర్‌దే

మొదటిపేజీ తరువాయి...

నిర్మించాలని కేసీఆర్ భావించారు. కేంద్రాన్ని భాగస్వామిగా చేస్తే మొత్తం రూ. 27 వేల కోట్లలో సగానిపైగా భారం తగ్గుతుందని భావించి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని సంప్రదించారు." అని గుర్తుచేశారు.

ఉత్తర భాగానికి ఆటంకాలు అధిగమించాం

రీజినల్ రింగ్‌రోడ్డు ఉత్తర భాగం అనుమతులకు 2015 నుంచి 2017 వరకు పలుసార్లు సంప్రదించినా కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును వదులుకోవద్దని భావించిన కేసీఆర్ 50 శాతం భూసేకరణ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని కేంద్రానికి హామీ ఇవ్వడంతో దిగివచ్చిన కేంద్రం 2017లో సూత్రప్రాయంగా అంగీకరించిందని చెప్పారు. కేంద్రం పనులు ప్రారంభించకపోవడంతో 2018 ఆగస్టు 27న నితిన్ గడ్కరీని కేసీఆర్ సంప్రదించారని, తాను కూడా 2019 అక్టోబర్ 29న గడ్కరీని కలిసి వినతిపత్రం ఇచ్చానని తెలిపారు. కేంద్రంపై కేసీఆర్ ప్రభుత్వం ఒత్తిడి పెంచడంతో ఉత్తర ప్రాంతంలో రీజినల్ రింగ్ రోడ్డును 'భారత్‌మాల' ప్రాజెక్టులో చేపడుతామని కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వెల్లడించారు. 2022 సెప్టెంబర్ నుంచి 2023 సెప్టెంబర్ మధ్య 76 శాతం భూసేకరణ పూర్తయిందని, ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగాయని తెలిపారు. కానీ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఎన్ని అబద్ధాలు చెప్పినా కేసీఆర్ చేసిన పనులే సమధానం చెబుతాయని స్పష్టంచేశారు.

దక్షిణ భాగంలో దోపిడీకి కుట్ర!

దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కూడా కేసీఆర్ హాయాంలోనే కేంద్రం సూత్రప్రాయంగా అనుమతించిందని ప్రశాంత్‌రెడ్డి వెల్లడించారు. కానీ అప్పటి అలైన్మెంట్‌లో మార్పులు చేసి, కాంగ్రెస్ నేతల భూములున్న ప్రాంతాల మీదుగా నిర్మించేందుకు కుట్ర చేస్తున్నారని, దారి మళ్లించడం వల్ల అయ్యే రూ.12,500 కోట్ల అదనపు భారాన్ని ప్రజలపై మోపేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రం అనుమతులకు విరుద్ధంగా ట్రిపుల్‌ఆర్ నిర్మించి ప్రజలపై భారం మోపితే బీఆర్ఎస్ ఊరుకోబోదని, ప్రజల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని తేల్చిచెప్పారు.

ఆర్‌బీవీబీఆర్‌కు కాంగ్రెస్ చేసింది సున్నా

ఇటీవల రెడ్డి హాస్టల్‌లో ఓ కార్యక్రమానికి వెళ్లిన మంత్రి వెంకట్‌రెడ్డి ఆర్‌బీవీబీఆర్‌కు ఏం చేశారో చెప్పాలని ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఆర్‌బీవీబీఆర్ సొసైటీకి ఏ సీఎం చేయని విధంగా కేసీఆర్ రూ.500 కోట్లు విలువైన 10 ఎకరాల భూమిని బుద్వేల్‌లో కేటాయించారని తెలిపారు. భవన సముదాయం కోసం రూ.10 కోట్లు సమకూర్చినట్టు చెప్పారు. రెడ్డి, ఇతర వర్గాల విద్యార్థులకు సేవ చేస్తున్న ఆర్‌బీవీబీఆర్ సొసైటీ అభివృద్ధికి కేసీఆర్ పాటుపడ్డారని గుర్తుచేశారు. నారాయణగూడలోని పాత రెడ్డి హాస్టల్ పక్కన ఖాళీగా ఉన్న రూ.10 కోట్ల విలువైన స్థలాన్ని మహిళల హాస్టల్‌కు కేటాయించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. సీఎం, మంత్రులు ఇప్పటికైనా కేసీఆర్ చేసిన పనులను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నాలు మాని, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

రేవంత్‌రెడ్డి చేసిందేమీ లేదు

రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 13 నెలలు దాటుతున్నా ట్రిపుల్‌ఆర్ కోసం ఒక్క ఎకరం భూమి కూడా సేకరించలేదని వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. పనులకు కేంద్రం టెండర్లు పిలిస్తే తామేదో చేసినట్టు సీఎం, మంత్రులు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హాయాంలో డిపాజిట్ చేసిన రూ.100 కోట్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రాజెక్టును తామే చేపడుతున్నట్టు చెప్పుకోవడం కోమటిరెడ్డికి సిగ్గుచేటు అని విమర్శలు గుప్పించారు. కోమటిరెడ్డి చెప్పినట్టు ఫిబ్రవరిలో పనులు చేపట్టకపోతే సీఎం, మంత్రుల అబద్ధాలను ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు.

ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసనలహోరు

సిరిసిల్ల నిర్మల్ అర్బన్ /ఆదిలాబాద్ ఖమ్మం, డిసెంబర్ 30: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన దీక్షలు రోజు రోజుకూ ఉధృతమవుతున్నాయి. సోమవారం 21వ రోజు వినూత్న రీతిలో నిరసన కొనసాగించారు. సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట వంటావార్పు నిర్వహించి, రోడ్డుపై భోజనాలు చేశారు. ఆదిలాబాద్‌లోని తెలంగాణ చౌక్ వద్ద కళ్లకు గంతలు కట్టుకొని ఆందోళన తెలిపారు. వీరికి ఆదిలాబాద్ ఎంపీ జీ నగేశ్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులపై సీఎం రేవంత్‌రెడ్డి మొండి వైఖరి సరికాదన్నారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట యజ్ఞం చేసి నిరసన తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి, జిల్లా నాయకుడు గుండాల కృష్ణ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

సమ్మె విరమిస్తేనే సమస్యల పరిష్కారంపై దృష్టి: మంత్రుల సూచన

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు సమ్మె విరమిస్తేనే వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క సూచించారు. తమ సమస్యలు పరిష్కరించాలని గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులతో సోమవారం మంత్రులు పొన్నం, సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమ్మె చేస్తున్న దాదాపు 19,500 మంది సమగ్ర శిక్షా, కేజీబీవీ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తక్షణమే సమ్మె విరమించాలని కోరారు. ఈ సందర్భంగా తాము సుదీర్ఘకాలంగా పని చేస్తున్నామని, తమను రెగ్యులరైజ్ చేయడం లేదా ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కూల్ అమలుచేయాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా, కేజీబీవీలు కేంద్రం పరిధిలో 60 శాతం, రాష్ట్రం పరిధిలో 40 శాతం ఉంటాయని, ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. సమ్మె విరమిస్తే సమస్యల పరిష్కారానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని సబ్ కమిటీతో సమావేశానికి పిలుస్తామని హామీ ఇచ్చారు. నాన్ ఫైనాన్సియల్ డిమాండ్లలో మహిళా ఉద్యోగులకు మెటర్నిటీ లీవులు, సీఎల్స్ పరిష్కరమయ్యేలా చూస్తామని తెలిపారు. సమావేశంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో నినదిస్తున్న ఆర్పీల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు రూప్‌సింగ్, రాంబాబుయాదవ్, మారయ్య, ఆర్పీలు

ఆర్పీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్
- ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ఆర్పీల మహాధర్నా

చిక్కడపల్లి, డిసెంబర్ 30 : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న రిసోర్స్‌పర్సన్ల(ఆర్పీ) 7 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఆర్పీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద చేపట్టిన మహాధర్నాకు బీఆర్టీయూ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా రాంబాబుయాదవ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి మహిళలను కోటీశ్వర్లు చేస్తామని చెప్పారని, కానీ కూటికి లేకుండా చేస్తున్నారనే విషయం ఆర్పీల పరిస్థితిని చూస్తే అర్థమవుతుందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్పీలకు రూ.6 వేల వేతనం పెంచినట్టు గుర్తుచేశారు. సంఘం గౌరవాధ్యక్షుడు రూప్‌సింగ్ మాట్లాడుతూ.. ఆర్పీలు నిత్యం మహిళా సంఘాల బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని మండిపడ్డారు. ఆర్పీలకు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్టీయూ ఉపాధ్యక్షుడు మారయ్య మాట్లాడుతూ.. ఆర్పీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మానుకోట సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంకణాల శ్రీమతి, కోశాధికారి ఎస్‌కే జహార, ఉపాధ్యక్షులు అనూరాధ, స్వర్ణలత, మంగాదేవి, పెద్దసంఖ్యలో ఆర్పీలు పాల్గొన్నారు.

యూజీసీ పేస్కేల్ అమలుచేయాల్సిందే

- యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల డిమాండ్
- రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట మహాధర్నా

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 30 : యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు యూజీసీ పే స్కేల్ అమలుచేయాల్సిందేనని విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా కదం తొక్కిన కాంట్రాక్ట్ అధ్యాపకులు.. తమ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు నిరసన విరమించబోమని తేల్చిచెప్పారు. ఈ మేరకు సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను ప్రభుత్వం చిన్నచూపు చూడొద్దని కోరారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడంతో పాటు చాలీచాలని వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినవిధంగా తక్షణమే యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్ట్ అధ్యాపకుల న్యాయమైన సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో అన్ని యూనివర్సిటీలను స్తంభింపజేసేలా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపేందర్, వేల్పుల, విజయేందర్‌రెడ్డి, పల్లాటి నరేశ్, నవీన్, చిరంజీవి, రేష్మారెడ్డి, కిశోర్, పర్వతాలు, సోమేశ్, మహేశ్వర్‌రెడ్డితోపాటు పెద్దసంఖ్యలో కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొన్న కాంట్రాక్టు అధ్యాపకులు

పత్తి కొనుగోళ్ల కోసం చిన్నఅడిశర్లలో ఆందోళనకు దిగిన రైతులు

పత్తి రైతుల రాస్తారోకో

సీసీఐ కేంద్రాల్లో కొనుగోళ్లు చేయడం లేదని ఆందోళన

కొండమల్లేపల్లి, డిసెంబర్ 30 : నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి శివారులోని నాగార్జునసాగర్–హైదరాబాద్ రహదారిపై సోమవారం పత్తి రైతులు రాస్తారోకో చేశారు. శివగణేశ్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటుచేసిన సీసీఐ సెంటర్‌కు పత్తి తీసుకువచ్చి వారం రోజులు గడుస్తున్నా కోనుగోలు చేయడంలేదని ఆందోళనకు దిగారు. మండల పరిధిలో రెండు జిన్నింగ్ మిల్లులు ఉండగా దళారులు తీసుకువచ్చిన పత్తినే ఎక్కువ కొనుగోలు చేస్తున్నారని, రైతుల పత్తిని రోజులు తరబడి కోనుగోలు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆందోళన వ్యకం చేశారు. సర్కారు స్పందించి వెంటనే పత్తి కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల రాస్తారోకోతో రోడ్డుకు ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. సీఐ ధనుంజయ్యగౌడ్ చేరుకుని రైతులలు, సీసీఐ అధికారులు, మిల్లు యాజమాన్యంతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

పత్తి కొనుగోలు నిలిపివేతపై రైతుల ధర్నా

వికారాబాద్‌లో పత్తిలోడ్ వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టి నిరసన

వికారాబాద్, డిసెంబర్ 30 : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పి మాట తప్పడంపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కాటన్ మిల్లుకు పత్తిని అమ్మేందుకు రైతులు వచ్చారు. మిల్లు యాజమానులు రోజుకు 2వేల కింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయని, పత్తి కొనమని తేగేసి చెప్పడంతో పత్తి రైతులు రోడ్డునపడ్డారు. దీంతో కోపంతో ఉన్న రైతులు జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి మహవీర్ చౌరస్తా వద్ద పత్తిలోడ్‌తో ఉన్న వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టి ధర్నా చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దళారుల వాహనాలను మాత్రమే ముందు పంపించి... డబ్బులు వసూలు చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కలుగ చేసుకొని సమస్యను కలెక్టర్‌కు విన్నవించుకోవాలని సూచించారు. రైతులు పత్తి వాహనాలను తీసుకొని కలెక్టరేట్‌కు చేరుకున్నారు.



వికారాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డుపై ధర్నా చేస్తున్న పత్తి రైతులు

రోడ్డెక్కిన పత్తి రైతులు

తెల్లబంగారం కొనాలని డిమాండ్

కోదాడ-జడ్చర్ల హైవేపై రాస్తారోకో

చారకొండ, డిసెంబర్ 30 : నాగర్‌కర్నూల్–నల్లగొండ జిల్లాల సరిహద్దులో ఉన్న తిరుమల కాటన్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్రంలో వారంరోజులుగా కొనుగోళ్లు నిలిపివేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ..సోమవారం చారకొండ మండలం మర్రిపల్లి సమీపంలో పత్తి వాహనాలను కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై అడ్డంగా నిలిపి రాస్తారోకో చేపట్టారు. నిబంధనల మేరకు పత్తి క్వింటాలు ధర రూ.7,521, రూ.7,471, రూ.7,421 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. తేమ, కాయ పేరుతో పూర్తిస్థాయిలో ధరను వేయకుండా కొర్రీలు పెడుతున్నారని వాపోయారు. కిరాయి ట్రాక్టర్లలో పత్తిని తీసుకొచ్చి ఏడు రోజులుగా ఇక్కడే ఉండడంతో కిరాయి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోగా.. ఎస్సై శంషొద్దీన్ చేరుకొని మార్కెట్ కార్యదర్శి కిరణ్‌కు విషయం వివరించారు. కిరణ్‌తోపాటు సీసీఐ అధికారులు వచ్చి పత్తిని కొంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విమరించారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలోని కోదాడ–జడ్చర్ల హైవేపై రాస్తారోకో చేపట్టిన పత్తి రైతులు

'డబుల్' బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని ధర్నా

కల్వకుర్తిలో లబ్ధిదారుల ఆందోళన

కల్వకుర్తి, డిసెంబర్ 30 : డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని కోరుతూ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో నిర్మించిన ఇండ్ల వద్ద టెంట్ వేసుకుని లబ్ధిదారులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం గూడులేని పేదల కోసం కల్వకుర్తి సమీపంలో సర్వే నంబర్ 99 ప్రభుత్వ భూమిలో 240 ఇండ్లు నిర్మించిందని తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీడ్రా నిర్వహించి లబ్ధిదారులను సైతం ఎంపిక చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం మారడంతో ఇప్పటివరకు వాటిని కేటాయించలేదని వాపోయారు. గతంలో ఆందోళన చేపడితే ఈ నెల 30 వరకు అందజేస్తామని చెప్పారని, గడువు ముగిసినా ఇవ్వలేదని ఆరోపించారు. ఎస్సై మాధవరెడ్డి చేరుకొని ధర్నా విరమించాలని నచ్చజెప్పినా వారు వినలేదు. ఎమ్మెల్యే వచ్చి ఇండ్లు ఇచ్చేవరకు జరిగేదిలేదని తేల్చిచెప్పారు.

ఎన్‌టీపీసీ లిమిటెడ్ (భారత ప్రభుత్వ సంస్థ)

నోటీసు

నమోదిత కార్యాలయం చిరునామా: NTPC భవన్, కోర్–7, స్కోప్ కాంప్లెక్స్, 7–ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, లోధి రోడ్, న్యూ ఢిల్లీ–110003
కార్పొరేట్ ఐడెంటిఫికేషన్ నంబర్–L40101DL1975GOI007966

1. పై పేరుగల దరఖాస్తుదారు 01–04–2024 నుండి 31–03–2029 వరకు తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్–I (1600 MW) టారిఫ్ నిర్ణయించుట కొరకు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (CERC), న్యూ ఢిల్లీ సమక్షంలో దరఖాస్తు దాఖలు చేసారు.
2. జనరేటింగ్ స్టేషన్ లబ్దిదారులు:
   a) ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TSNPDCL), H.No. 2-5-31/2, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్–506001.
   b) దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TSSPDCL), మింట్ కాంపౌండ్, కార్పొరేట్ ఆఫీస్, హైదరాబాద్–500063.
3. జనరేటింగ్ స్టేషన్ సామర్థ్యం : 1600 MW
4. ఆమోదిత ప్రాజెక్ట్ మూలధన వ్యయం** : రూ. 10,624.18 కోట్లు.
   మూలధన వ్యయం ఆమోదించిన అథారిటీ :ఆమోదం కొరకు CERCకు దాఖలు చేయడమైనది
5. కమర్షియల్ ఆపరేషన్ షెడ్యూల్ చేయబడిన తేది : 29–11–2020
6. స్టేషన్ కమర్షియల్ ఆపరేషన్ వాస్తవ తేదీ : 01–03–2024
7. స్టేషన్ కమర్షియల్ ఆపరేషన్ తేదీన క్యాపిటల్ వ్యయం : వర్తించదు
8. టారిఫ్ వివరాలు:

వివరాలు	నిర్ణయించవల్సిందిగా కోరిన సంవత్సరం వారీగా టారిఫ్					
	గత సంవత్సరం టారిఫ్**	2024-25	2025-26	2026-27	2027-28	2028-29
1.కెపాసిటీ ఛార్జీలు (రూ. లక్ష/ సంవత్సరానికి)	204884.24	221194.56	232580.17	238425.54	251889.14	2385754.40
2.ఇంధన ఛార్జీలు (Rs/kwh)	3.80	3.833				

** గౌరవనీయ CERCతో దాఖలు చేయబడిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్–I (1600 MW) నిమిత్తం 2019–24 కాలవ్యవధి కొరకు టారిఫ్ ట్రూయింగ్–అప్ కొరకు పిటిషన్ ఆధారంగా.

9. టారిఫ్ నిర్ణయించుటకు దాఖలు చేసిన దరఖాస్తు కాపీ NTPC వెబ్‌సైట్ అనగా www.ntpc.co.inలో Tab " Notices" క్రింద పోస్ట్ చేయబడింది.
10. దరఖాస్తులో గల టారిఫ్ నిర్ణయించుట కొరకు ప్రతిపాదలపై ఏవేని సలహాలు మరియు అభ్యంతరాలను కమిషనర్ ఇ–ఫైలింగ్ పోర్టల్ ద్వారా లబ్దిదారులతో సహా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు ప్రచురణ నుండి 30 రోజులలోగా దరఖాస్తుదారుకు ఒక కాపీతో ఫైల్ చేయాలి.

ప్రదేశం: నోయిడా (U.P.) (ఉమాశంకర్ మొహంతి)
తేది: 02–12–2024 అడిషనల్ జనరల్ మేనేజర్ (కమర్షియల్)

విద్యుత్‌రంగ అగ్రగామి